
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 307 | శనివారం 6 సెప్టెంబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-






# గంగమ్మ ఒడికి గణనాథుడు

- ఘనంగా ముగిసిన మహా నిమజ్జనం
- ఘనంగా ముగిసిన ఖైరతాబాద్ గణపతి నిమజ్జన కార్యక్రమం
- హుస్సేన్ సాగర్‌లో లంబోదరుడికి భక్తుల ఘన వీడ్కోలు
- భారీ క్రేన్ సహాయంతో విగ్రహ నిమజ్జనం
- భక్తజన సంద్రంగా మారిన ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాలు
- గణపతి బప్పా మోరియా నినాదాలతో మార్మోగిన వీధులు

2



# చంద్రబాబు 10న అనంతలో పర్యటన

- సీఎం సభను విజయవంతం చేయండి..
- పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి..
- ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు, మాజీమంత్రి ఉమామహేశ్వరరావు, రాష్ట్ర రైతు తెలుగు అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి



**అంకుశం న్యూస్ రాయదుర్గం సెప్టెంబర్ 6**

అనంతపురం జిల్లా అనంతపురం నగరంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన విజయవంతం చేయాలని ప్రతి ఒక్క నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని ప్రభుత్వ విప్ రాయదుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు పిలుపునిచ్చారు సెప్టెంబర్ 10వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయాలని రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు,మాజీ మంత్రి ఉమామహేశ్వర్ రావు, రాష్ట్ర రైతు తెలుగు అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి లు పిలుపునిచ్చారు. రాయదుర్గం పట్టణంలోని శ్రీ సీతారామాంజనేయ - మిగతా2లో

# లిక్కర్ కేసులో ముగ్గురికి బెయిల్

## కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ్‌రెడ్డి, బాలాజీ గోవిందప్పకు ఉపశమనం



**(అంకుశం ప్రతినిధి, అమరావతి, సెప్టెంబర్ 6):**

లిక్కర్ కేసులో అరెస్టై రిమాండ్‌లో ఉన్న మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డి, మాజీ ఐఏఎస్ అధికారి ధనుంజయరెడ్డి, భారతీ సిమెంట్స్ డైరెక్టర్ బాలాజీ గోవిందప్పలకు ఏసీబీ కోర్టు శనివారం బెయిల్ మంజూరు చేసింది. మే 13న బాలాజీ గోవిందప్పను అరెస్ట్ చేయగా ఆయన 117 రోజులుగా జైల్లో ఉన్నారు. మే 16న ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డిలను సిట్ అరెస్ట్ చేయగా 113 రోజులుగా జైల్లో ఉన్నారు

# 115 మంది డాక్టర్లకు గోల్డ్ మెడల్స్



- మరో 41 మందికి సిల్వర్ మెడల్స్
- 9న ఎన్టీఆర్ యూనివర్శిటీ స్నాతకోత్సవం
- అదేరోజు విద్యార్థులకు మెడల్స్‌ను ప్రదానం చేయనున్న గవర్నర్ నజీర్

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

విజయవాడలోని ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం 27, 28వ స్నాతకోత్సవం ఈ నెల 9న నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా 115 మంది డాక్టర్లకు గోల్డ్ మెడల్స్, మరో 41 మందికి సిల్వర్ మెడల్స్‌ను యూనివర్శిటీ కులపతిఈ హెూదాలో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా అవార్డులను అందజేయనున్నారు. ఇందుకు సంబంధించి - మిగతా3లో

# రైతులంటే అంత చిన్న చూపేంటి?



- ఈనెల 9న వైఎస్సార్‌సీపీ 'అన్నదాత పోరు'
- ఆర్డీవో కార్యాలయాల ఎదుట శాంతియుత నిరసనలు
- 'రాష్ట్రంలో నియంతృత్వ పాలన నడుస్తోంది
- రైతులు యూరియా అడిగితే బొక్కలో తోస్తానంటూ సీఎం మాట్లాడతారా?
- రైతులను బెదిరించటం, తొక్కుతాం, నారతీస్తాం అంటారా?
- ఈ ప్రభుత్వ మెడలు వంచేంత వరకు వైఎస్సార్‌సీపీ పార్టీ వెనుకడుగు వేయదు.

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి తాడేపల్లి**

ఏపీలో చంద్రబాబు సర్కార్ నిర్లక్ష్యం కారణంగా రైతులకు యూరియా కొరత, రైతాంగ సమస్యలపై వైఎస్సార్‌సీపీ నిరసనలకు పిలుపునిచ్చింది. ఈ క్రమంలో ఈనెల 9న వైఎస్సార్‌సీపీ 'అన్నదాత పోరు' కార్యక్రమం చేపట్టనుంది. ఇందులో భాగంగా ఆర్డీవో కార్యాలయాల ఎదుట శాంతియుత నిరసనలు చేపట్టాలని పార్టీ నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా 'అన్నదాత - మిగతా3లో



# ఎంపీ మిథున్‌రెడ్డికి మధ్యంతర బెయిల్

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

వైఎస్సార్‌సీపీ రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డికి కోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చింది. ఉప రాష్ట్రపతి ఎన్నిక ఈనెల 9న జరుగుతున్న దృష్ట్యా ఎన్నికల్లో ఓటేసేందుకు అనుమతిస్తూ ఏసీబీ కోర్టు శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. తిరిగి 11వ తేదీన సరెండర్ కావాలని ఆయన్ను కోర్టు ఆదేశించింది. అక్రమ మద్యం కుంభకోణం కేసులో సిట్ ఆయన్ను జూలై 19న అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

# టిడ్కో గృహ సముదాయాలు మార్చి 31 నాటికి అందుబాటులోకి



- మున్సిపల్‌శాఖ మంత్రి పి.నారాయణ
- "2014-19 మధ్య సీఎం చంద్రబాబు 7లక్షల టిడ్కో గృహాలకు అనుమతించగా... అందులో 5లక్షల గృహాలకు పరిపాలనా అనుమతి తీసుకొని 4.74లక్షల గృహాల పనులు ప్రారంభించాం
- ఆ తర్వాత 2019లో వచ్చిన ప్రభుత్వం 2.61లక్షల గృహాలు చాలని కుదించింది
- గత ప్రభుత్వం ఖాళీ ఖజానా అప్పగించింది
- రూ.10లక్షల కోట్ల అప్పు రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి కర్నూలు**

రాష్ట్రంలోని 163 టిడ్కో గృహ సముదాయాలు మార్చి 31 నాటికి అందుబాటులోకి రానున్నాయని మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ తెలిపారు. కర్నూలు శివారులోని టిడ్కో గృహ సముదాయాలను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. "2014-19 మధ్య సీఎం చంద్రబాబు 7లక్షల టిడ్కో గృహాలకు అనుమతించగా... అందులో 5లక్షల గృహాలకు పరిపాలనా అనుమతి తీసుకొని 4.74లక్షల గృహాల పనులు ప్రారంభించాం. ఆ తర్వాత 2019లో వచ్చిన ప్రభుత్వం 2.61లక్షల గృహాలు చాలని కుదించింది. గత ప్రభుత్వం ఖాళీ ఖజానా అప్పగించింది. రూ.10లక్షల కోట్ల అప్పు రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. ప్రజల నుంచి వచ్చే పన్నులు అప్పులు తీర్చడానికే సరిపోతున్నాయి. - మిగతా3లో

# మోడీతో లోకేశ్ భేటీలు.. కథ అదేనా?

**విజయవాడ :** ఢిల్లీ కేంద్రంగా ఏపీలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. ముఖ్యంగా ఏపీ మంత్రి నారా లోకేష్ తరచూ ప్రధాని నరేంద్ర మోడీని కలుస్తుండడం ప్రాధాన్యతను సంతరించుకుంది. నాలుగు నెలల వ్యవధిలోనే లోకేష్ రెండుసార్లు ప్రధాని మోదీని కలిశారు. అయితే ఒక సాధారణ రాష్ట్ర మంత్రికి ప్రధాని అపాయింట్మెంట్ ఇవ్వడం అనేది ఇక్కడ కీలక పాయింట్. రాష్ట్రాల ముఖ్యమంత్రులకే కలిసేందుకు ప్రధాని అపాయింట్మెంట్ లభించడం కష్టం. అటువంటిది మంత్రి నారా లోకేష్ కు అపాయింట్మెంట్ దక్కుతుండడం వెనుక ఏంటి కథ అనేది ప్రధాన చర్చగా నడుస్తోంది. అయితే లోకేష్ ప్రధానిని కలిసిన ప్రతిసారి రాష్ట్రం కోసమేనని ప్రచారం జరుగుతోంది. తెలుగుదేశం పార్టీ అనుకూల మీడియా సైతం రాష్ట్ర ప్రయోజనాలు, పెండింగ్ ప్రాజెక్టుల కోసమేనని చెబుతూ వస్తోంది. అయితే దాని వెనుక బిజెపి భారీ వ్యూహం ఉందని తెలుస్తోంది. గతంలో జరిగిన తప్పిదాన్ని తెలుగుదేశం పార్టీ సరి చేసుకునే ప్రయత్నం చేస్తోందని విశ్లేషకుల అభిప్రాయం.తెలుగుదేశం పార్టీ 2019 నుంచి 2024 మధ్య సంక్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంది. 2019 ఎన్నికలకు ముందు ఎన్డీఏ నుంచి బయటకు వచ్చింది తెలుగుదేశం. అది పరోక్షంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సహాయపడింది. ఎప్పుడైతే చంద్రబాబు ఎన్డీఏ కు దూరమయ్యారు బిజెపికి పరోక్షంగా దగ్గరయ్యే ప్రయత్నం చేసింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అది తెలుగుదేశం పార్టీతో పాటు చంద్రబాబుకు తీవ్ర నష్టం చేసింది. 2018 ఎన్నికలకు ముందు చంద్రబాబు అరెస్టు అయ్యారు. 52 రోజులపాటు రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉండిపోయారు. ఆ సమయంలో లోకేష్ పడిన తపన అంతా ఇంతా కాదు. ఢిల్లీలో రోజుల తరబడి ఉండిపోయి తండ్రి బెయిల్ కోసం ప్రయత్నించారు. ఆ సమయంలో హోం మంత్రిగా ఉన్న అమిత్ షా అపాయింట్మెంట్ కోసం తెగ ప్రయత్నం చేశారు. కానీ అపాయింట్మెంట్ దక్కలేదు. కానీ ఏడాది తిరిగేసరికి అదే



లోకేష్ కు ప్రధాని మోదీ అపాయింట్మెంట్ ఇట్టే లభిస్తోంది.నాలుగు నెలల వ్యవధిలో మంత్రి నారా లోకేష్ ప్రధాని నరేంద్ర మోడీని కలవడం ఇది రెండోసారి. విశాఖ పర్యటనకు వచ్చినప్పుడు.. అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనుల శంకుస్థాపన సమయంలో కూడా ప్రధాని నరేంద్ర మోడీ.. లోకేష్ ను దగ్గరకు తీసుకున్నారు. ఢిల్లీకి ప్రత్యేకంగా ఆహ్వానించారు. దీంతో లోకేష్ ఈ ఏడాది మేలో కుటుంబ సమేతంగా ఢిల్లీ వెళ్లారు. ప్రధాని నరేంద్ర మోడీతో దాదాపు రెండు గంటలసేపు గడిపారు. తాజాగా మరోసారి ఈరోజు ప్రధాని నరేంద్ర మోడీతో దాదాపు గంట సేపు సమావేశం అయ్యారు నారా లోకేష్. రాష్ట్ర ప్రయోజనాల కోసమేనని.. పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలని లోకేష్ కోరినట్లు టిడిపి అనుకూల మీడియా రాసుకొచ్చింది. దానికే అయితే నారా లోకేష్ ఢిల్లీ వెళ్లి ప్రధాని నరేంద్ర మోడీని కలవనక్కర్లేదన్నది ఒక అభిప్రాయం. ఎప్పటికీ సీఎం చంద్రబాబుతో పాటు మంత్రులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు తరచూ వెళ్లి కేంద్ర అధికారులకు కలుస్తున్నారు. కేంద్ర మంత్రులకు కలుస్తుండడంతో ఎప్పటికప్పుడు ఆ ప్రాజెక్టులకు మోక్షం కలుగుతోంది.ప్రధాని నరేంద్ర మోదీని మంత్రి నారా లోకేష్ తరచూ కలుస్తుండడం వెనుక భారీ వ్యూహం ఉన్నట్లు తెలుస్తోంది. ఎవరు అవునన్నా కాదన్నా తెలుగుదేశం పార్టీకి భావి నాయకుడు నారా లోకేష్. గత అనుభవాల దృష్ట్యా బిజెపితో లాంగ్ ట్రావెల్ చేయాలని టిడిపి భావిస్తోంది. మరోవైపు జాతీయ రాజకీయ అవసరాల దృష్ట్యా తెలుగుదేశం పార్టీని శాశ్వత మిత్రుడిగా చేసుకోవాలని చూస్తోంది. ఇలా రెండు పార్టీల పరస్పర ప్రయోజనాల కోసమే ప్రధాని నరేంద్ర మోడీని నారా లోకేష్ తరచూ కలుస్తున్నట్లు తెలుస్తోంది. మరి ఇందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# చిత్తూరు నేతలకు లిక్కర్ లింక్

**తిరుపతి :** లిక్కర్ లింకులు మొత్తం ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని వైసీపీ చుట్టూ తిరుగుతున్నాయి. రోజుకొకరు విచారణకు హాజరు కావడం?. ఒకరి తర్వాత ఒకరు అరెస్ట్ అవుతుండడంతో ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న టెన్షన్ వైసీపీ శ్రేణుల్లో పెరిగిపోతుందంట. దీంతో నెక్ట్ ఎవరన్న చర్చ జిల్లాలో పొలిటికల్ సర్కిల్లో సాగుతోంది. అయితే అసలు లిక్కర్ కేసులో వీరికి సంబంధం ఉందా అని ఆశ్చర్యం కలిగేలా నేతలు అరెస్టు అవ్వడంతో ఇప్పుడు హాట్ టాపిక్ మారింది. ఆ క్రమంలో వైసిపి లోని కొందరు సీనియర్లు సైతం అసలు ఈ జిల్లాలో ఎవరెవరికి లింకులు ఉన్నాయి అని ఆరా తీస్తున్నారంట.. వైసీపీ హయాంలో రూ.3,500 కోట్ల లిక్కర్ స్కాం. ఏపీ లిక్కర్ స్కాం కేసులో సిట్ దూకుడు పెంచింది. రూ. 3500 కోట్లపైగా స్కాం జరిగినట్లు గుర్తించిన సిట్ అధికారుల దర్యాప్తులో పలువురు జైలుపాలవుతున్నారు. ఇప్పటికే ధనంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డితో పాటు కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, సజ్జల శ్రీధర్ రెడ్డి, చాణక్య, పైలా దిలీప్, బాలాజీ గోవిందప్ప ఈ కేసులో అరెస్ట్ అయ్యారు. పోలీసుల కస్టడీలో విచారణ ఎదుర్కుంటున్నారు. వారితో పాటు మరో 39 వరకు సిట్ నిందితులుగా చేర్చింది. ఎన్నికల సమయంలో లిక్కర్ నిధులు పంచారని అభియోగాలు. చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, వెంకటేష్ నాయుడు అరెస్టు అయ్యారు.వారిద్దరూ అరెస్టు తరువాత రాజంపేట ఎంపి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని సిట్ అరెస్టు చేసింది. ఇక చెవిరెడ్డి కుమారుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి లిక్కర్ కేసులో నిందితుడిగా ఉన్నారు. లిక్కర్ స్కామ్ లో వచ్చిన ముడుపులను చంద్రగిరి సహా పలు నియోజకవర్గాలో ఎన్నికల సమయంలో పంచారని అభియోగాలను ఎదుర్కొంటున్నారు. అయితే ఈ కేసులో ఉన్న వారందరిలో చిత్తూరు జిల్లాకు చెందిన వారే ఎక్కువగా ఉండటం గమనార్హం. జిల్లాలకు చెందిన మిథున్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మోహిత్‌రెడ్డి, చెవిరెడ్డి వ్యక్తిగత కార్యదర్శి బాలాజీతో పాటు కిరణ్ కూమార్ రెడ్డి, సైఫ్ అహ్మద్‌లపై కేసు నమోదు అయ్యింది. ఇప్పటికే అరెస్టు అయ్యి జైల్లో ఉన్న వీరందరినీ సిట్ విచారించింది. ఎప్పటికప్పుడు కొత్త పేర్లు వస్తుండటంతో వైసీపీలో కలవరం. ఇక అక్కడితే ఆగుతుందని జిల్లా నేతలు భావిస్తున్న తరుణంలో ఎప్పటికప్పుడు కొత్త పేర్లు బయట వస్తుండడంతో ఎప్పుడు ఏంఎమీ జరుగుతుందనే టెన్షన్ ఇటు నేతల్లోను కేడర్ నెలకొందట. ఇక తన వరకు ఇక కేసు రాదనుకున్న మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామి సైతం నెల క్రితం అయనకు సిట్ నోటీసులు ఇవ్వడంతో అనారోగ్య కారణాల వల్ల వాట్సాప్ లో పంపిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. అయితే దానికి సంతృప్తి చెందని సిట్ అధికారులు నేరుగా నారాయణ స్వామి ఇంటికి వచ్చి అరుగంటల పాటు విచారణ జరిపారు. దాంతో ఇక మాజీ డిప్యూటీ సీఎం, వైసీపీ ప్రభుత్వంలో ఎక్సైజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన నారాయణస్వామి ఇక



అరెస్టు అవుతారనే ప్రచారం జోరుగా సాగింది. అయితే సిట్ విచారణలో మద్యం పాలసీ మార్పులో ఆయన పాత్ర , ఆన్ లైన్ ద్వారా మద్యం బుకింగ్ లు మార్చి మ్యాన్ వల్ చేయడం, ప్రభుత్వ మద్యం దుకాణాల ఏర్పాటు, డిజిటల్ చెల్లింపులు ఎందుకు చేయలేదు అన్న అంశాలపై వందకు పైగా ప్రశ్నలు అడగటంమే కాకుండా టెక్నికల్ టీమ్స్ ద్వారా అయన గాడ్జెట్స్ ను పరిశోధించారు. రెవెన్యూ అధికారుల సమక్షంలో అయన వాంగ్మూలం రికార్డు చేసినట్లు తెలిసింది. అయితే అయన చాలా ప్రశ్నలకు అంతా పైవారు చెప్పమన్నట్లు చేశానని చెప్పుకొచ్చారంట. ఆ క్రమంలో మొత్తం వ్యవహారం సీరియస్ అయ్యింది. అయితే నారాయణస్వామి ఎవరిపేర్లు చెప్పాదరనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.. విజయానందరెడ్డికి సిట్ నుండి పిలుపు. ఇక నారాయణ స్వామిని విచారణతో మాత్రమే సరి పెట్టడంతో అందరూ ఉపిరి పీల్చుకున్నారు.. అయితే ఊహించని విధంగా చిత్తూరు వైసీపీ ఇన్చార్జి విజయానందరెడ్డికి సిట్ నుండి పిలుపు రావడంతో విచారణ హాజరయ్యారు. వైసీపీ హయాంలో మద్యం డిపోల నుంచి షాపులకు తరలించేందుకు ఆయన కాంట్రాక్టు పొందారనే సమాచారం. పొరుగు రాష్ట్రాల్లో రవాణా చేసే ట్రాన్స్ పోర్ట్ కంపెనీలకు ఇస్తున్న మొత్తం కన్నా ఎక్కువకు ఈ కాంట్రాక్టు దక్కించుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఎన్నికల సమయంలో చెవిరెడ్డి సూచనల మేరకు లిక్కర్ ముడుపుల్ని వైసీపీ అభ్యర్థులకు విజయానందరెడ్డి చేరవేసినట్లు సిట్ గుర్తించింది. వీటన్నింటిపై సుదీర్ఘంగా సిట్ అధికారులు ప్రశ్నించినట్లు టాక్ నడుస్తోంది. అలా జిల్లాలో నగరిలో రోజాకు ,తిరుపతి, కాళహస్తి, పూతలపట్టు, పీలేరు, జీడి నెల్లూరుకు అ నగదు చేరవేసినట్లు అనుమానిస్తున్నారంట. వీటిపై ఆయన మొదట తనకు ఏమీ తెలియదని, మద్యం సరఫరా కాంట్రాక్టు మాత్రమే చేశానని బుకాయించారంట. అయితే సిట్ అధికారులు చూపిన ఆధారాలతో గుట్టు విప్పక తప్పలేదంట. విజయానందరెడ్డిని సిట్ అధికారులు మరోసారి విచారణకు రావాలని చెప్పినట్లు సమాచారం. కీలక నేతల విచారణలతో వైసీపీ శ్రేణుల్లో టెన్షన్. చిత్తూరు జిల్లాలో వరుసగా వైసీపీ నేతలు సిట్ విచారణ హాజరవుతుండటంతో తర్వాత ఏం జరుగుతుందని టెన్షన్‌లో ఉన్నారట జిల్లా సీనియర్ నేతలు, క్యాడర్. జిల్లా సీనియర్ నేతల పరిస్థితి ఇలా ఉంటే మరోవైపు పార్టీ ప్రముఖులు సైతం అసలు కొన్ని విషయాలు తమకే తెలియని విధంగా ఉన్నాయంటూ ముక్కున వేలు వేసుకుంటున్నారట. ఆ క్రమంలో అసలు జిల్లాలో ఏం జరిగిందన్న విషయాన్ని కొందరు పార్టీ సీనియర్లు జిల్లా నేతల నుంచి పూర్తిస్థాయి సమాచారాన్ని అడిగి తెలుసుకుంటున్నట్లు సమాచారం. ఇక వీరితో పాటు తిరుపతి మాజీ ఎమ్మెల్యే, టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డికి సైతం లిక్కర్ స్కామ్‌లో భాగం ఉందంటూ టిడిపి నేత పట్టాభి చేసిన వ్యాఖ్యలు జిల్లా వైసీపీలో మరింత ఆందోళనకు గురి చేస్తున్నాయంట. ఇక ఎన్నికల సమయంలో మద్యం డిపోల నుండి వేలాది మద్యం బాటిళ్లను జిల్లాలో పంపిణీ చేశారని, అలా పంపిణీ చేసిన వాటిలో నగరిలోనే అతిపెద్ద స్థాయిలో మద్యం డంప్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారని దానిని వెనుక ఎవరు ఉన్నారో తేల్చాలని డిమాండ్ చేస్తున్నారు కూటమి నేతలు. ఇలా రాష్ట్రంలోనే అతిపెద్ద లిక్కర్ స్కామ్ గా చెబుతున్న కేసులో వరుసగాచిత్తూరు జిల్లాకు సంబంధించిన నేతలే చిక్కుకోవడంతో పార్టీ శ్రేణులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారట

# 18 నుంచి అసెంబ్లీ

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ శాసనసభ వర్షాకాల సమావేశాలు సెప్టెంబర్ 18, 2025 నుంచి వెలగపూడిలోని అసెంబ్లీ హాలులో ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాలకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ జారీ చేశారు. సమావేశాలు 10 రోజుల పాటు జరిగే అవకాశం ఉంది. బీఏసీ సమావేశంలో తుది నిర్ణయం తీసుకుంటారు. శాసనసభ సమావేశాలు సెప్టెంబర్ 18న ఉదయం 9 గంటలకు ప్రారంభం కానుం డగా, శాసనమండలి సమావేశాలు అదే రోజు ఉదయం 10 గంటలకు మొదలవుతాయి. సమావేశాల వ్యవధిని ఉభయ సభలు విడివిడిగా బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ) సమావేశాల ద్వారా నిర్ణయిస్తారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఈ సమావేశాల ఏర్పాట్ల గురించి ముందుగానే వివరాలు వెల్లడించారు. ఈ సమావేశాల్లో రాష్ట్రంలో అమలవుతున్న సూపర్ సిక్స్ పథకాలు, అమరావతి అభివృద్ధి, బనకచర్ల ప్రాజెక్ట్ వంటి కీలక అంశాలపై చర్చలు జరగనున్నాయి. పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ల ద్వారా రాష్ట్రంలోని ముఖ్యమైన సమస్యలు , ప్రభుత్వ పథకాల పురోగతిని వివరించే అవకాశం ఉంది. పలు కీలక బిల్లులకు కూటమి ప్రభుత్వం ఆమోదం తెలిపే అవకాశం ఉంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, మునుపటి ప్రభుత్వం నుంచి వచ్చిన సవాళ్లు, ప్రస్తుత ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై కూడా చర్చలు జరిగే అవకాశం ఉంది. సమావేశాలకు ముందు, సెప్టెంబర్ 14 మరియు 15 తేదీల్లో మహిళా ఎమ్మెల్యేల కోసం ఒక ప్రత్యేక సదస్సు నిర్వహించనున్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 300 మంది మహిళా ఎమ్మెల్యేలు ఈ సదస్సుకు హాజరవుతారని స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. మొదటి రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, లోక్‌సభ స్పీకర్ హాజరవుతారు, ముగింపు రోజున గవర్నర్ కూడా పాల్గొంటారు. ఈ సదస్సుకు హాజరయ్యే ఎమ్మెల్యేలకు తిరుమల శ్రీవారి దర్శనం కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వైఎస్ఆర్‌సీపీ సభ్యులు ఈ సమావేశానికి హాజరయ్యే అవకాశం కనిపించడం లేదు. జగన్ కు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వకపోతే తాము వచ్చేది లేదని ఇప్పటికే తేల్చేశారు. అయితే వరుసగా అరవై రోజుల పాటు సభకు రాకపోతే అనర్హతా వేటు వేసే అధికారం సభకు ఉంది. ఈ దిశగా చర్యల గురించి ఆలోచిస్తామని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు చెప్పారు. అందుకే ఈ అసెంబ్లీ సమావేశాలు హాట్ టాపిక్ గా మారనున్నాయి.గత సమావేశాల్లో గవర్నర్ ప్రసంగానికి జగన్ సహా ఎమ్మెల్యేలు హాజరయ్యారు. అయితే ప్రసంగం ప్రారంభమైన ఐదు నిమిషాల్లోనే వారు గవర్నర్ ప్రసంగ పాఠాలు చించి వేస్తూ.. నినాదాలు చేస్తూ బయటకు వెళ్లిపోయారు. అధికారికంగా తాము సభకు హాజరైనట్లేనని..అందుకే అనర్హతా వేటు పడదని వారు భావించారు. అది గవర్నర్ ప్రసంగం అనేది బిజినెస్ డే కాదని.. అది లెక్కలోకి రాదని తర్వాత అసెంబ్లీ వర్గాలు చెప్పాయి.

## చంద్రబాబు 10న అనంతలో పర్యటన

-మొదటిపేజీ తరువాయి

కళ్యాణ మండపంలో ఐదు మండలాల పార్టీ నాయకులతో కార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ అనంతపురంలో జిల్లాలో ఈ నెల 10 వ తేదీన సీఎం నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమం విచ్చేస్తున్నారు అన్నారు. కావున ఐదు మండలాల పార్టీ నాయకులు కార్యకర్తలు, టిడిపి ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన ప్రజలు ప్రతి ఒక్కరూ తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ ఏర్పడినప్పటి నుంచి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను , అమలు చేసిన పథకాలను వివరించారు.తెలుగుదేశం పార్టీ అమలు చేసిన పథకాల గురించి ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ ప్రతిష్టతకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలన్నారు. గత వైసిపి ప్రభుత్వం అరాచక పాలనలో జరిగిన విధ్వంశాలను ప్రజలకు తెలిపాలన్నారు. ప్రస్తుతం వైసీపీ విషపూరిత ప్రచారాలకు గుణపాఠం చెప్పాలని కార్యకర్తలకు సూచనలు ఇచ్చారు. భవిష్యత్తులో ఆంధ్ర రాష్ట్రానికి గోదావరి,కృష్ణ, పోలవరం ప్రాజెక్టులను ఏర్పాటు చేసి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసేందుకు శ్రీకారం చుట్టామన్నారు.పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్క కార్యకర్తకు న్యాయం చేకూర్చే పార్టీ ఒక టిడిపి అని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల పార్టీ ఐదు మండలాల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడ్కో గృహ సముదాయాలు మార్చి 31 నాటికి అందుబాటులోకి

-మొదటిపేజీ తరువాయి

అయినప్పటికీ.. అపార అనుభవం ఉన్న సీఎం చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలను సమర్థంగా అమలు చేస్తూ రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్న క్యాంటీన్లు తెరిపించాం. కర్నూలులో పదివేల టిడ్కో గృహాలతో చేపట్టిన టౌన్‌షిప్‌ను గత పాలకులు ఆపేశారు. రాష్ట్రం మొత్తం 163 టౌన్‌షిప్‌ల నిర్మాణం పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. కర్నూలు నగరంలో ఆక్రమణలకు గురైన పార్కు స్థలాలను పరిశీలించి చర్యలు తీసుకుంటాం. జగన్నాథ గట్టుపై ఉన్న హౌసింగ్ కాలనీని హౌసింగ్ డిపార్ట్‌మెంట్ వారు చూస్తున్నారు. త్వరలో వాటిపై కూడా నిర్ణయం ఉంటుంది" అని మంత్రి నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమలశాఖ మంత్రి టీజీ భరత్, జిల్లా కలెక్టర్ బి.నవ్య, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, కోడుమూరు ఎమ్మెల్యేల బొగ్గుల దస్తగిరి, కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## రైతులంటే అంత చిన్న చూపేంటి?

-మొదటిపేజీ తరువాయి

పోరు' పోస్టర్‌ని వైఎస్సార్‌సీపీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు లేళ్ల అప్పిరెడ్డి, మొండితోక అరుణ్ కుమార్, నందిగం సురేష్, వెల్లంపల్లి శ్రీనివాస్, టీజేఆర్ సుధాకర్ బాబు, రాయన భాగ్యలక్ష్మి, మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ..'రాష్ట్రంలో నియంతృత్వ పాలన నడుస్తోంది. రైతులు యూరియా అడిగితే బొక్కలో తోస్తానంటూ సీఎం మాట్లాడతారా?. రైతులను బెదిరించటం, తొక్కుతాం, నారతీస్తాం అంటారా?. రైతులంటే అంత చిన్న చూపేంటి?. ఈ ప్రభుత్వ మెడలు వంచేంత వరకు వైఎస్సార్‌సీపీ పార్టీ వెనుకడుగు వేయదు. రైతులకు యూరియా సరఫరా చేసే వరకు పోరాటం చేస్తాం. ఈనెల 9న ఆర్డీవో కార్యాలయాల ఎదుట శాంతియుత నిరసనలు చేపడతాం. రాష్ట్రంలో ఇప్పటికి 60 శాతం సాగు కూడా కాలేదు. కానీ, ఎక్కడా యూరియా మాత్రం అందటం లేదు. యూరియాను టీడీపీ నేతలే బ్లాక్ మార్కెట్‌కు తరలించుకున్నారు. సమస్యను సృష్టించి, అందులో నుంచి దోపిడీ చేయటం టీడీపీ నేతలకు బాగా తెలుసు. రైతులకు విత్తనాలు, ఎరువులు ఏవీ అందటం లేదు. ఎరువుల కొరత లేదంటున్న చంద్రబాబుకు రైతుల క్యూలు కనపడటం లేదా?. కాళ్లు అరిగేలా తిరుగుతున్న రైతులు కనపడటం లేదా?. మిర్చి, పొగాకు, మామిడి రైతులు కష్టపడుతుంటే చంద్రబాబు చోద్యం చూశారు. వైఎస్ జగన్ వెళ్తే హడావుడిగా కేంద్రానికి లేఖలు రాశారు. ఉల్లికి ధర లేదని వైఎస్సార్‌సీపీ నేతలు వెళ్తే మళ్ళీ హడావుడి చేశారు. ఇదేమైనా నియంతృత్వ పాలనా?. యూరియా అడిగితే బెదిరించే సీఎంని ఇప్పుడే చూస్తున్నాం' అని వ్యాఖ్యలు చేశారు.

## 115 మంది డాక్టర్లకు గోల్డ్ మెడల్స్

-మొదటిపేజీ తరువాయి

విశ్వవిద్యాలయ విసి డాక్టర్ పి. చంద్రశేఖర్ శనివారం డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ.. కోవిడ్ వల్ల 2021 వ బ్యాచ్ కి చెందిన 27 వ, 2022 వ బ్యాచ్ కి చెందిన 28 వ స్నాతకోత్సవం నిర్వహించలేదన్నారు. సెప్టెంబర్ 9 వ తేదీ న తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళా క్షేత్రంలో ఉదయం 11.30 నిమిషాలకు 27 వ మరియు 28 వ స్నాతకోత్సవాలు రాష్ట్ర గవర్నర్ విశ్వ విద్యాలయ కులపతి జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందన్నారు. యూనివర్శిటీ ప్రధానం చేసే గౌరవ డాక్టరేట్ కోసం ముగ్గురు పేర్లతో గవర్నర్ కు పంపించగా డిల్లీలోని నేషనల్ హార్ట్ ఇనిస్టిట్యూట్ కు చెందిన చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ %-% చీఫ్ కార్డియాక్ సర్జన్ డా. ఓపీ యాదవ కు గౌరవ డాక్టరేట్ డిగ్రీ కి ఎంపిక చేశారన్నారు. 27 వ స్నాతకోత్సవానికి 53 మంది విద్యార్థులకు, 28 వ స్నాతకోత్సవానికి 67 మంది విద్యార్థులకు గోల్డ్, సిల్వర్ మెడల్స్ అందించనున్నార న్నారు. వచ్చే ఏడాది నుంచి రెగ్యులర్ గా స్నాతకోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. యూనివర్శిటీలో రీసెర్చ్ యాక్టివిటీస్ కొరకు 75 లక్షల గ్రాంట్ ఇవ్వటం జరిగిందన్నారు. యూనివర్శిటీ రిజిస్ట్రార్ డా. వి. రాధికా రెడ్డి మాట్లాడుతూ 2021, 2022 సంవత్సరాలకు సంబంధించిన 27 వ, 28 వ స్నాతకోత్సవాలను ఒకేసారి నిర్వహించడం జరుగుతుందన్నారు. 21 వ స్నాతకోత్సవానికి సంబంధించి 53 మంది విద్యార్థులకు 72 మెడల్స్ ( 55 గోల్డ్, 17 సిల్వర్), 18 క్యాష్ ప్రైజ్ లు, 28 వ స్నాతకోత్సవానికి సంబంధించి 67 మంది విద్యార్థులకు 84 మెడల్స్ ( 60 గోల్డ్, 24 సిల్వర్), 20 క్యాష్ ప్రైజ్ లు అందించనున్నారన్నారు. పీహెచ్ డీ పూర్తి చేసిన 5 మందికి పీహెచ్ డీ పట్టాలు, సూపర్ స్పెషాలిటీ లో 1 కి డిగ్రీ అందించనున్నారు. మెడల్స్ వచ్చిన వారు స్నాతకోత్సవానికి వచ్చి తీసుకుంటారన్నారు. కార్యక్రమంలో ఆర్ అండ్ డీ డైరెక్టర్ డాక్టర్. సూర్యప్రభ, జాయింట్ రిజిస్ట్రార్ (అకడమిక్) కే. నీలిమ, డిప్యూటీ రిజిస్ట్రార్ కే. సుసన్న రామర్స్ , ప్రెస్ అండ్ మీడియా కన్వీనర్ ఎమ్.వీ. అక్కి రాజు లు పాల్గొన్నారు.

## ఇకపై చదువుతో పాటే విదేశీ భాషల్లో శిక్షణ

-మొదటిపేజీ తరువాయి

విదేశాల్లో నర్సింగ్ జాబ్ చేయాలనేది తమ కల అని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కలలను సాకారం చేసుకున్నట్లు వివరించారు. ఆడపిల్లలకు చదువు ఎందుకు అని అందరూ హేళన చేశారని, ఇప్పుడు ఫారిన్ వెళ్తుంటే తమ తల్లిదండ్రులు చాలా గర్వపడుతున్నారని యువతులు హర్షం వ్యక్తంచేశారు. పేద కుటుంబం నుంచి వచ్చి అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగం పొందడం ఆనందంగా ఉందన్నారు.

## జగన్ సభ్యత్వం రద్దయితే... ఉపఎన్నిక

**కడప :** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి త్వరలో జరగనున్న అసెంబ్లీ సమావేశాలకు తప్పనిసరిగా హాజరు కావాల్సి ఉంది. ఆయన అసెంబ్లీకి రాకపోతే ఎమ్మెల్యే పదవికే ఎసరు వస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఈ నెల 18వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఇప్పటి వరకూ బడ్జెట్ సమావేశాలు తొలి రోజు అంటే గవర్నర్ ప్రసంగం ఉండే సమయంలో మాత్రమే జగన్ తో పాటు ఆయన పార్టీకి సంబంధించిన ఎమ్మెల్యేలు హాజరవుతున్నారు. పదకొండు మంది ఎమ్మెల్యేలు గత ఎన్నికల్లో గెలవడంతో వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వలేమని అధికార పక్షం చెబుతుంది. అదే సమయంలో శాసనసభలో ప్రతిపక్షం అనేది లేదు కాబట్టి తమకు ఆ హోదా ఇవ్వాలని వైసీపీ డిమాండ్ చేస్తుంది. రాజ్యాంగ నిబంధనల ప్రకారం శాసనసభలో పది శాతం మంది సభ్యుల బలం ఉంటేనే ప్రతిపక్ష హోదా ఇస్తారు.

# చంద్రబాబు సభలో రాప్తాడు సత్తా చూపుదాం






**– మహిళా లోకం పెద్ద ఎత్తున తరలిరావాలి**

**– పర్చూరు ఎమ్మెల్యే సాంబశివ రావు, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు**

**– సూపర్ హిట్ సభపై రాప్తాడులో టీడీపీ సమన్వయ కమిటీ సమావేశం**

**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 6:** అనంతపురంలో జరగబోయే సూపర్ సిక్స్-సూపర్ హిట్ విజయోత్సవ సభకు పెద్ద ఎత్తున తరలివచ్చి రాప్తాడు నియోజకవర్గంలో టీడీపీ సత్తా ఏంటో చూపిద్దామని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. ఈనెల 10న విజయోత్సవ సభ జరగనున్న నేపథ్యంలో దీనిని విజయవంతం చేసేందుకు నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. రాప్తాడు టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే పరిటాల సునీత ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో రాప్తాడు నియోజకవర్గం కో-ఆర్డినేషన్ కమిటీ సభ్యులు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, ఏపీ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ మన్నే సుబ్బారెడ్డి, రాప్తాడు అబ్జర్వర్ ఆదోని కృష్ణమ్మ ఇతర కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సభకు ఎంత మంది వస్తారు.. వారి వాహనాలు, భోజన సౌకర్యాలు ఎలా చేయాలన్న అంశం గురించి నాయకులు చర్చించారు. కార్యక్రమానికి సంబంధించి నాయకులు దిశానిర్దేశ్యం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గత రెండేళ్లలో రాష్ట్ర స్థాయి కార్యక్రమాలు జిల్లాలో ఏవీ జరగలేదని.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ సభ జరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ దీనిని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. గ్రామాల్లో వార్డుల దగ్గర నుంచి ప్రతి నాయకుడు, కార్యకర్త ఈ సభను విజయవంతం చేసే బాధ్యత తీసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తోందని.. ఇందులో సూపర్ సిక్స్ పథకాలను ఏడాదిలోపే అమలు చేశామన్నారు. మరీ ముఖ్యంగా ఇంట్లో ఎంతో మంది పిల్లలు ఉన్నా అందరికీ తల్లికి వందనం కింద 15వేల రూపాయల సాయం, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, పింఛన్లు పెంపు, అన్నదాత సుఖీభవ వంటి పథకాలపై హర్షం వ్యక్తమవుతోందన్నారు. మహిళలు ఎక్కువగా ప్రభుత్వ పథకాలపై సంతోషంగా ఉన్నారన్నారు. ఎక్కడ ఏ మహిళను పలుకరించినా.. ఈ పథకాల గురించి మాట్లాడుతున్నారన్నారు. అందుకే రాప్తాడు నియోజకవర్గం నుంచి 50వేల మందికి తగ్గకుండా జనం తరలివచ్చే అవకాశం ఉందన్నారు. ఇందులో సగం మందికి పైగా మహిళలే ఉంటారన్నారు. మరోవైపు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ రాప్తాడు అంటే




తెలుగుదేశం పార్టీకి కంచుకోట అన్నారు. ఇక్కడి ప్రజలు పరిటాల కుటుంబాన్ని, టీడీపీని ఎంతగా ఆదరిస్తున్నారో అందరికీ తెలుసునన్నారు. ఇప్పుడు మనకు అత్యంత సమీపంలోనే రాష్ట్ర స్థాయిలో విజయోత్సవ సభ నిర్వహిస్తున్న నేపథ్యంలో దీనిని విజయవంతం చేయాల్సిన బాధ్యత కూడా మనపై ఉందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ ఏ సభ జరిగినా రాప్తాడు నుంచి భారీ కార్యకర్తలు తరలివస్తారన్నారు. ఇప్పుడు అదే స్పూర్తితో భారీగా జనం వచ్చేలా చూడాలన్నారు. మనం గతంలో జగన్మోహన్ రెడ్డి లాగా ఇచ్చిన మాట తప్పలేదని.. ప్రతి హామీని నెరవేరుస్తున్నామన్నారు. సూపర్ సిక్స్ పథకాలపై ప్రజల్లో మంచి స్పందన ఉందని.. మరీ ముఖ్యంగా మహిళలు ఈ ప్రభుత్వ పని తీరుపై సంతోషంగా ఉన్నారన్నారు. స్వచ్ఛందంగానే ఈ కార్యక్రమాన్ని తరలివచ్చే అవకాశం ఉందని.. ఇలాంటి సమయంలో నాయకులు చొరవ తీసుకుంటే ఈ సభను మరింత విజయవంతం చేయవచ్చన్నారు...

# ధైర్యంగా ఉండండి పార్టీ అండగా ఉంటుంది

## – వైసీపీ కార్యకర్తలను పరామర్శించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలూరు సాంబశివారెడ్డి

**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 6:** అనంతపురం జిల్లా సింగనమల నియోజకవర్గంలోని వైయస్సార్సీపీ కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని పార్టీ మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్ని విధాలుగా అండగా ఉంటారని మీ కుటుంబానికి ఏ సహకారం కావాలన్నా ఎల్లప్పుడూ ముందుంటానని వైయస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలూరు సాంబశివారెడ్డి అన్నారు. వైఎస్సార్సీపీ కార్యకర్తలు మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ పుట్లూరు మండలంలో పలు గ్రామాల్లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి & ఎన్నారై కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి పర్యటించారు. అరకటవేముల గ్రామంలో వైసీపీ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి భార్య అమరావతి అనారోగ్యంతో విశ్రాంతి తీసుకుంటుండగా ఆమెను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీసిన ఆలూరు సాంబశివారెడ్డి. సూరేపల్లి గ్రామంలో అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్న వైసీపీ కార్యకర్త నాగశేఖర్‌ను కలుసుకుని ధైర్యం చెప్పారు. ఓబులాపురం గ్రామానికి వెళ్లి జిల్లా కార్యదర్శి రమణా



యాదవ్ తండ్రి కిష్టయ్యను పరామర్శించి ఆరోగ్య స్థితి గురించి ఆలూరు సాంబశివారెడ్డి తెలుసుకున్నారు. కుమ్మనమలలో వినాయక చవితి నిమజ్జన సందర్భంగా గాయపడిన కార్యకర్తలు శ్రీనివాసులు, నాగార్జునలను కలిసి వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. వెంగన్నపల్లి గ్రామంలో బైక్ ప్రమాదంలో మరణించిన కార్యకర్త సుధాకర్



రెడ్డి కుటుంబాన్ని ఆలూరు సాంబశివారెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. కుటుంబానికి భరోసా కల్పిస్తూ ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాఘవరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ మూలి వెంకట్రామిరెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను గౌరవించాలి.

**– ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు సుమలత.**




**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 6:** తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను గౌరవించినప్పుడే విద్యార్థులకు ఉన్నత విద్య లభిస్తుంది అని ఇన్నర్ వీర్ క్లబ్ అధ్యక్షురాలు సుమలత, కార్యదర్శి లక్ష్మి, ఐ ఎస్ ఓ అంబటి అరుణ శ్రీ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని కొత్తపేటలో గల మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను నిర్వహించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి ఆడపిల్లలే రేపటి పౌరులుగా తీర్చి దిద్దుకోవాలని, ధైర్యం, సాహసం, ఎదుర్కొనుట లాంటివి అలవాటు చేసుకోవాలన్నారు. చదువుతోపాటు కరాటే తదితర లాంటి కూడా అలవాటు చేసుకోవాలన్నారు. అనంతరం చట్టంపై అవగాహన కల్పిస్తూ సమాజంలో మహిళలపై, బాలికలపై జరుగుతున్న దాడులను ఏ విధంగా ఎదుర్కోవాలి అన్న వాటిని కూడా బాలికలకు వివరించారు. తదుపరి ఆ పాఠశాల హెడ్మాస్టర్ రాంప్రసాద్ను, టీచర్లు విజయలక్ష్మి చంద్రమౌళి తదితరులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు సునీత ఫరాహానా బేగం తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల నల్ల బ్యాడ్జ్ నిరసన



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 6:** ప్రభుత్వం 5 సెప్టెంబర్ ఇచ్చిన ఆదేశాల కు విముఖత తెలియచేస్తూ గ్రామ వార్డ్ సచివాలయ ఉద్యోగుల JAC పిలుపు మేరకు ధర్మవరం మండలం లోని అన్ని డిపార్ట్మెంట్ సచివాలయం ఉద్యోగులు ఈరోజు నల్ల బ్యాడ్జిలు ధరించి గాంధీయ మార్గంలో నిరసన తెలియచేసి పరిపాలన అధికారి నబి సార్ గారికి వినతి పత్రం ఆందచేయడం జరిగింది.. సచివాలయం ఉద్యోగుల ఆత్మగౌరవం సమస్యకి కారణం అవుతున్న వాలంటీర్ విధులను చేయుటకు విముఖత తెలియచేస్తూ, గతంలో ఒక వాలంటీర్ ఒక క్లస్టర్ మాపింగ్ ఉండగా, ఇప్పుడు ఒక ఉద్యోగిని ఒకటికంటే ఎక్కువ క్లస్టర్ మాపింగ్ చేసి బలవంతంగా ఇంటింటికి తిరిగి వాట్సాప్ సర్వీస్ కు సంబందించి అవగాహనా కార్యక్రమం కు ఇచ్చిన ఆదేశాలు తీవ్రంగా వ్యతిరేకిస్తూ నల్ల బ్యాడ్జిలతో సచివాలయం కి హాజరు ఐయ్యి విధులు నిర్వర్తించడం జరిగింది. ఈ నిరసన లో అంకే శ్రీధర్, వంశీ, వేల్పుల మోహన్, పద్మ, లావణ్య, శ్రావణి, రోషనార, మోహన్, మంజునాథ్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## .శాస్త్రోక్తంగా శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి పవిత్ర సమర్పణ

**అంకుశం న్యూస్ తిరుపతి సెప్టెంబర్ 6:** కడప జిల్లా దేవుని కడప శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న పవిత్రోత్సవాల్లో భాగంగా రెండో రోజు శనివారం శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ నిర్వహించారు. ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి సహస్రనామార్చన, నిత్యార్చన చేపట్టారు. ఆ తరువాత పవిత్ర సమర్పణ నిర్వహించారు. ఇందులో స్వామివారి మూలమూర్తికి, ఉత్సవర్లకు, ఉప ఆలయాలకు, పరివార దేవతలకు, విమానప్రాకారానికి, ధ్వజస్తంభానికి పవిత్రాలు సమర్పించారు. కాగా, సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు యాగశాలలో పవిత్ర హెూమాలు తదితర వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. సెప్టెంబర్ 07వ తేదీ ఆదివారం పవిత్ర విసర్జనలు, మహా పూర్ణాహూతి, కుంభ ప్రోక్షణ, పవిత్ర వితరణ, విద్వత్ సంభావన నిర్వహిస్తారు. అనంతరం స్వామివార్లకు, అమ్మవార్లకు వీధి ఉత్సవం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు పర్యటనకు భారీగా ఏర్పాట్లు

**ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో హెలిప్యాడ్ లలో ఏర్పాట్ల పరిశీలన**





**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 6:** అనంతపురం జిల్లా అనంతపురం నగరంలో ఈనెల 10వ తారీఖున ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటించనున్నారు ఇందుకోసం ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ శ్రేణులు భారీగా ఏర్పాట్లు చేస్తున్నాయి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనంతపురం జిల్లా పర్యటన నేపథ్యంలో శనివారం నగరంలోని అనంతపురం - బెంగుళూరు జాతీయ రహదారిలో టాటా మోటార్స్ ఎదురుగానున్న స్థలంలో ఏర్పాటు చేస్తున్న రెండు హెలిప్యాడ్ లలో ఏర్పాట్లను రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి వర్యులు శ్రీమతి ఎస్.సవిత, రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, , జిల్లా ఎస్పీ పి.జగదీష్ తదితరులు పరిశీలించారు.లి

ఈ కార్యక్రమంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ వెంకటశివుడు యాదవ్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, ఆర్డీఓ కేశవ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.


## ముఖ్యమంత్రి పర్యటనలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

**– ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**



**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 6:** అనంతపురం జిల్లా అనంతపురం నగరంలో ఈనెలసెప్టెంబర్ 10న అనంతపురంలో సూపర్ సిక్స్ - సూపర్ హిట్ బహిరంగ సభకు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ,యువ నాయకుడు మంత్రివర్యులు నారా లోకేష్ మరియు బిజెపి పెద్దలు, ఎన్డీఏ నాయకులు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా విజయోత్సవ సభలో పార్కింగ్ ఏరియా మరియు ట్రాఫిక్ సమస్యలు ఏర్పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పోలీస్ డిపార్ట్మెంట్ వారికి పలు అధికారులకు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ చైర్మన్ రామరాజు, అనంతపురం జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ , ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ గారు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొనకండ్ల రాజేష్, బిజెపి రాష్ట్ర నాయకులు సండిరెడ్డి శ్రీనివాసులు చిరంజీవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం మూసివేత



**పామూరు సెప్టెంబర్ 6 అంకుశం న్యూస్ :**ప్రకాశం జిల్లాలో ప్రసిద్ధి చెందిన కనిగిరి నియోజకవర్గం సిఎస్ పురం మండలం కోవిలంపాడు లోని శ్రీశ్రీశ్రీ మిట్టపాలెం నారాయణస్వామి ఆలయాన్ని చంద్రగ్రహణం కారణంగా ఆదివారం మూసివేస్తున్నట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి గిరిరాజు నరసింహ బాబు తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంట నుండి సోమవారం తెల్లవారుజామున 5 గంటల వరకు గ్రహణం కారణంగా ఆలయం మూతపడుతుందన్నారు. ఆలయ శుద్ధి, సంప్రోక్షణ అనంతరం సోమవారం ఉదయం ఏడు గంటల నుంచి స్వామి దర్శనానికి భక్తులను అనుమతిస్తామన్నారు.

## సీఎం చంద్రబాబు పర్యటనపై కలెక్టర్ వినోద్ కుమార్ తో చర్చించిన పయ్యావుల కేశవ్



**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 6 :**అనంతపురం జిల్లా అనంతపురం నగరంలో ఈనెల 10వ తారీఖున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటిస్తున్నారు ఈ పర్యటనకు సంబంధించి జిల్లా మంత్రి పయ్యావుల కేశవ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తో చర్చించారుఅనంతపురం నగరంలోని ఆర్.అండ్.బి అతిథి గృహంలో శనివారం ఈనెల 10వ తేదీన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి అనంతపురం జిల్లా పర్యటన నేపథ్యంలో గౌరవ రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ గారిని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, మర్యాద పూర్వకంగా కలిసి.. పలు అంశాలపై చర్చించారు. చంద్రబాబు పర్యటనలో ఎటువంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకొని పగడ్బందీగా సక్సెస్ చేయాలని జిల్లా కలెక్టర్ కు మంత్రి ఆదేశించారు

# చంద్రబాబు దళితులకు బీసీలకు క్షమాపణ చెప్పాలి

- అవినీతి ఒక శింగనమల లోనే నా, కుప్పం లో లేదా? మంగళగిరి లో లేదా? పులివెందులలో లేదా?
- ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని, డా. పోతుల నాగరాజు డిమాండ్.

**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 6:** సీఎం చంద్రబాబు నాయుడు దళితులకు బీసీలకు క్షమాపణ చెప్పాలని ఆ వర్గాలను అవినీతిపరులుగా ముద్ర వేస్తున్నారని ఇది క్షమించరాని నేరమని రిజర్వేషన్ పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షులు పోత్తుల నాగరాజు అన్నారు. అవినీతి రాజకీయాల గురించి కేవలం రాష్ట్రము లో ఒక శింగనమల నియోజకవర్గం లోనే జరుగుతుంది అనే ఒక బ్యాడ్ ప్రచారంను ఒక దళిత ఆడబిడ్డ ఎమ్మెల్యే గా ప్రాతినిధ్యం వహిస్తున్న చోట ఇద్దరు అగ్రకులాల వ్యక్తులను టూ మెన్ కమీటి పేరుతో మీరు మీ పార్టీ నాయకులు తయారు చేసిన వ్యవస్థ లో వారు చేస్తున్న తప్పుడు ప్రచారంకు ఒక ఆడబిడ్డ ను బలి చేస్తారా? ఇదేనా మీ నీతి, ఇదేనా మీరు దళిత మహిళలకు ఇచ్చే గౌరవం, ఇక్కడ మాత్రమే అవినీతి జరుగుతుంధా? మిగతా 174 నియోజకవర్గం ఎమ్మెల్యే లు నీతి వంతులని మీరు భావిస్తున్నారా? లేదా అనంతపురం ఎంపీమాత్రమే అవినీతి చేస్తున్నారు, మిగతా 24 మంది పార్లమెంట్ సభ్యులు నిజాయితీ పరులు అని మీరు భావిస్తున్నారా? లేదు ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉన్న MLA లు మంత్రులు, MLC లు ఎలాంటి అవినీతి చేయడం లేదు, ఒక శింగనమల MLA, అనంతపురం MP లు మాత్రమే అవినీతి చేస్తున్నట్లు పత్రిక లలోను, మీ చెప్పు చేతల్లో ఉన్న మీడియా లోను ఒక కుట్ర పూరిత ప్రకటనలు కొద్దీ మంది వ్యక్తులు చేయిస్తూ ఉన్న రాజకీయ కుట్ర లో దళిత, బలహీన వర్గంకు చెందిన ప్రజాప్రతినిధులు బలి కావాలాఇక్కడ కేవలం తమ ఆధిపత్యం కోసం పార్టీ పరువు ను తీస్తున్నారు, దళిత ఆడబిడ్డ ను అవమానాలకు గురి చేస్తున్నారు ఇలాంటి వారికీ ఎందుకు ఇంత బాధ్యత మీరు ఇచ్చారు? రాష్ట్రము లో ఏ నియోజకవర్గం లోను లేని సంప్రదాయం ఇక్కడ అమలు చేస్తున్నావ్. ఇదేనా మీకు దళిత ప్రజాప్రతినిధుల మీద ఉన్న గౌరవం, ఇదేనా ఒక ఆడబిడ్డ మీద ఉన్న గౌరవం సమాధానం చెప్పాలని, అక్కడ ఉన్న టూ మెన్ కమీటి ని వెంటనే రద్దు చేయాలని, అక్కడ నియోజకవర్గం లో పూర్తి స్వేక్ష ను MLA గారికి అప్పగించాలని, రిజర్వేషన్ల పరిరక్షణ సమితి (RPS) వ్యవస్థాపకులు డా. పోతుల నాగరాజు, ముఖ్యమంత్రి గారిని డిమాండ్ చేస్తున్నారు.




# యూరియా స్టాక్, సరఫరా
# పర్యవేక్షణలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- యూరియా సరఫరా, ఈ-క్రాప్ నమోదు సమాంతరంగా జరగాలి
- యూరియా పంపిణీలో అక్రమాలు జరిగితే 6A కేసులు నమోదు చేయండి
- జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి, సెప్టెంబర్ 06 :** శ్రీ సత్య సాయి జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలోరైతుల సంక్షేమానికి అధికారులందరూ నిబద్ధతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ అన్నారు. శనివారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాలులో యూరియా మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. యూరియా స్టాక్, సరఫరా పర్యవేక్షణలో ఆర్డీవోలు, వ్యవసాయ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. జిల్లాలో యూరియా స్టాక్, సరఫరా పరిస్థితులపై జిల్లా కలెక్టర్ గారు అధికారులతో ఆరా తీసి తగు సూచనలు, ఆదేశాలు జారీచేశారు. రైతులకు పారదర్శకంగా, సమయానుసారంగా ఎరువుల పంపిణీ జరగాలని సూచించారు. ప్రతి రోజు వ్యవసాయ శాఖ నుంచి వచ్చే డేటా ఆధారంగా ఆ రోజుకి ఎంత సరఫరా వస్తుందో, ఎంతమందికి పంపిణీ జరగబోతుందో ముందుగానే రైతులకు తెలియజేయాలని ఆదేశించారు. రాబోయే రోజుల్లో ఎంత యూరియా అవసరమవుతుందో ముందురోజే ప్రణాళిక వేసుకుని తక్షణమే ఇండెంట్ పంపించాలని, అలాగే వారానికి అవసరమయ్యే మొత్తం యూరియా డిమాండ్‌ను ముందుగానే ఇండెంట్ రూపంలో పంపాలని ఆర్డీవోలకు సూచించారు.

యూరియా స్టాక్, సరఫరా విషయంలో ఆర్డీఓలు ప్రత్యేక శ్రద్ధతో నిరంతరం పర్యవేక్షించాలని, ఆర్‌ఎస్‌కే కేంద్రాలతో పాటు PACS, ప్రైవేట్ షాపులపై కూడా నిఘా పెంచాలని ఆదేశించారు. స్టాక్, సరఫరా, నిల్వలలో ఎలాంటి తేడాలు గమనించిన వెంటనే 6A కేసులు బుక్ చేయాలని హెచ్చరించారు. ప్రతి రోజూ IFMS డేటాను తప్పనిసరిగా అప్లోడ్ చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా సమయానికి యూరియా అందేలా వ్యవసాయ శాఖ అధికారులు, ఆర్డీఓలు, తహసీల్దార్లు బాధ్యతతో పనిచేయాలని సూచించారు. మొత్తం సరఫరా ప్రక్రియ 15 రోజుల ప్రణాళిక ప్రకారమే సాగాలని, డిమాండ్-సరఫరా మధ్య గ్యాప్ తగ్గేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జేసి అభిషేక్ కుమార్, జిల్లా ఇంచార్జి వ్యవసాయ అధికారి రాము నాయక్, మార్క్ ఫెడ్ డిఎం గీతా, డిసిఓ కృష్ణా నాయక్, , జిల్లా పరిశ్రమల అధికారి నాగరాజు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శుభదాస్, విజిలెన్స్ నుండి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



# అన్నదాత పోరును విజయవంతం చేయండి

- అన్నదాత పోరు పోస్టర్ను ఆవిష్కరించిన అనంత వెంకట్రామిరెడ్డి

**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 6** :అనంతపురం జిల్లాలో ఈనెల తొమ్మిదో తారీఖున రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు జరిగే అన్నదాత పోరుని ప్రతి ఒక్కరూ సీరియస్ గా తీసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పెద్ద ఎత్తున రైతులను సమీకరించాలని అనంతపురం జిల్లా వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక రెండవ రోడ్డులోని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం నందు యూరియా కొరత, జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈనెల 9వ తారీఖున అనంతపురంలో నిర్వహించే అన్నదాత పోరు కార్యక్రమానికి సంబంధించి అనంతపురము జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత వెంకట రామి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషద్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ గారు పాల్గొన్నారు. కార్యక్రమలో మొదటగా అన్నదాత పోరు పోస్టరును ఆవిష్కరించారు, అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ రైతన్న కు అండగా, సాయంగా నిలబడిన నాయకుడు మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి , ప్రస్తుత ప్రభుత్వం రైతన్నకు ఏ విధంగా అండగా నిలబడక పోగా, యూరియా వంటి ఎరువులను బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకొనకుండా, పంటలకు గిట్టుబాటు ధర కల్పించకుండా అందరికీ అన్నం పెట్టే రైతన్నను నిర్లక్ష్యం చేస్తున్నారని, వెంటనే రైతులకు అందవలసిన ప్రతి ఒక్క పథకాన్ని, సాయాన్ని కూటమి ప్రభుత్వం అందజేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఈ నెల తొమ్మిదవ తేదీన జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహం నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు నిర్వహించే "అన్నదాత పోరు- రైతన్నకు బాసటగా వై.యస్.ఆర్.సి.పి " కార్యక్రమానికి పార్టీ కార్యకర







# సూపర్ సిక్స్ సూపర్ హిట్
# సభను సూపర్ సక్సెస్ చేద్దాం...

పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులతో సమావేశమైన మంత్రి సవిత






**అంకుశం ప్రతినిధిపెనుకొండ ,సెప్టెంబర్ 6:** ముఖ్యమంత్రి పర్యటనకు పెద్ద ఎత్తున పెనుకొండ నియోజకవర్గం నుంచి తరలి వెళ్లాలని మంత్రి సవితమ్మ పార్టీ కార్యాలయంలో నాయకులతో సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా నియోజకవర్గ పరిశీలకులు నరసింహారావు మరియు పరిశీలకులు మార్క్ ఫెడ్ చైర్మన్ బంగార్రాజు తో కలిసి సమీక్షించారు . ఈ సందర్భంగా మంత్రి సవిత గారు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఈ నెల 10 న 'సూపర్ సిక్స్ %-% సూపర్ హిట్' పేరుతో అనంతపురంలో ఒక భారీ బహిరంగ సభను నిర్వహించనుంది, ఈ సభకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హాజరుకానున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని అందరం కలిసి విజయవంతం చేద్దామని మంత్రి సవితమ్మ తెలిపారు..

# శాస్త్రోక్తంగా శ్రీ పద్మావతి
# అమ్మవారి ఆలయంలో పవిత్ర సమర్పణ





**అంకుశం న్యూస్ తిరుపతి సెప్టెంబర్ 6:** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో జరుగుతున్న పవిత్రోత్సవాల్లో భాగంగా రెండో రోజు శనివారం శాస్త్రోక్తంగా పవిత్ర సమర్పణ నిర్వహించారు. ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి సహస్రనామార్చన, నిత్యార్చన చేపట్టారు. ఆ తరువాత ఉదయం 11.30 గంటల నుండి పవిత్ర సమర్పణ నిర్వహించారు. ఇందులో అమ్మవారి మూలమూర్తికి, ఉత్సవర్లకు, ఉప ఆలయాలకు, పరివార దేవతలకు, విమానప్రాకారానికి, ధ్వజస్తంభానికి పవిత్రాలు సమర్పించారు. కాగా, సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు యాగశాలలో ఆరాధన, హోమాలు, నివేదన, తీర్థప్రసాద గోష్టి తదితర వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. సెప్టెంబర్ 07వ తేదీ ఆదివారం ఉదయం సుప్రభాతం అనంతరం సహస్రనామార్చన, నిత్యార్చన శుద్ధి చేపడుతారు. అనంతరం యాగశాలకు ఉత్సవమూర్తులు వేంచేపు చేస్తారు. యాగశాలలో హోమాలు, మహాపూర్ణాహుతి, శాంతి హోమం, పవిత్ర విసర్జనము, నివేదన, కుంభప్రోక్షణ, తీర్థప్రసాద వినియోగం చేపడుతారు. ఉదయం 10.00 గం.ల నుండి 11.30 గం.ల వరకు శ్రీకృష్ణస్వామి మఖమండపంలో స్నపన తిరుమంజనం, చక్రస్నానం చేపడుతారు. అటు తర్వాత పలు వైదిక కార్యక్రమాల తర్వాత ఆదివారం చంద్రగ్రహణంలో భాగంగా మధ్యాహ్నం 02.15 గం.లకు ఆలయాన్ని మూసివేస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, ఆలయ అర్చకులు, సూపరింటెండెంట్ రమేశ్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ లు పాల్గొన్నారు.

# అనాధ ఆశ్రమం లో
# కమతం కుటుంబ సభ్యుల అన్నదానం



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 6:** ధర్మవరం మండలం గొట్లూరు అనాధ ఆశ్రమం లో కమతం కుటుంబ సభ్యులు అన్నదానం చేశారు.న్యాయవాది కమతం కళ్యాణ్ కుమార్, శ్రీ మతి కె. శిల్ప దంపతులు తమ చిన్నారి చిన్మయి తార పుట్టినరోజు సందర్భంగా ఈ అన్నదానం చేసామని లాయర్ కమతం కళ్యాణ్ కుమార్ తెలిపారు.అదేవిదంగా రానున్న దసరా సందర్భంగా ముందుగా వృద్దులకు శుభాకాంక్షలు తెలియజేసారు.

# నారా లోకేష్ నాయకత్వంలో
# విద్య రూపురేఖలు మారుతున్నాయి

- ఎంపీ కేశినేని శివనాథ్
- ఆధునీకరించిన బి.ఎస్.ఆర్.కె మున్సిపల్ హైస్కూల్ ప్రారంభోత్సవం
- ప్రారంభించిన ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

**అంకుశం ప్రతినిధి విజయవాడ : సెప్టెంబర్ 6:** గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో విద్య రూపురేఖలు మారుతున్నాయనిరాష్ట్రాన్ని విద్యాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దటమే లక్ష్యంగా విద్య ఐటీ శాఖల మంత్రి నారాలోకేష్ కృషి చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచి నో అడ్మిషన్ బోర్డులు పెట్టే విధంగా పాఠశాల విద్య వ్యవస్థలో వినూత్న మార్పులకు మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. విజయవాడ తూర్పు నియోజకవర్గం 8వ డివిజన్, జమ్మిచెట్టు సెంటర్ దగ్గర ఆధునీకరించిన బి.ఎస్.ఆర్.కె మున్సిపల్ హైస్కూల్ తరగతి గదుల ప్రారంభోత్సవ కార్యక్రమం శనివారం జరిగింది. నూతనంగా ఏర్పాటు చేసిన రెండో అంతస్తులోని తరగతి గదులను ఎంపీ కేశినేని శివనాథ్ శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి తో కలసి ప్రారంభించి తరగతి గదులను ప్రరిశీలించారు. అలాగే ఎంపీ కేశినేని శివనాథ్ ఈ పాఠశాలలో కేశినేని ఫౌండేషన్ ద్వారా తన సొంత నిధులతో ఏర్పాటు చేయించిన లాంగ్ జంప్ పిట్ ను పరిశీలించారు. అలాగే టీచర్స్ డే సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయులను ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా శాలువాతో సన్మానించి జ్ఞాపికలు బహుకరించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ కార్పొరేషన్ ద్వారా అలాగే దాతల సహకారంతో రెండు కోట్ల 10లక్షల మేర నిధులతో రెండో అంతస్థు నిర్మాణం చేయడంతో పాటు, 14 తరగతి గదులు అదనంగా నిర్మించటం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన టీచర్స్ డే వేడుకల్లో ఉత్తమ ఉపాధ్యాయ్యులను సత్కరించుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని ఇందుకు దాతలు కూడా సహకరించాలని చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ విజయవాడ నగరంలో మొఘల్ రాజపురం జమ్మిచెట్టు వద్ద వున్నా బి.ఎస్.ఆర్.కె స్కూల్ కు మంచి పేరు ఉందని పేర్కొన్నారు. 2014 లో చంద్రబాబు పిలుపు మేరకు అమ్మ అసోసియేషన్ ముందుకు వచ్చి పాఠశాల అభివృధికి సహకరించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టార్ శ్రీనివాస్, 8వ డివిజన్ ప్రెసిడెంట్ కొత్తపల్లి రమేష్, లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



